




ఆదినం ఆదివారం. రోజంతా విశ్రాంతి తీసుకోవడం తప్ప ఇంకేమి చేయలేదు. అక్కడ ఉద్యోగంలో చేరినప్పటినుండి ప్రతి ఆదివారం ఊరిబయట నదికేసి వాహ్యాళి కెళ్లడం అలవాటయిపోయింది. ఆరోజుకూడ అలవాటును అతిక్రమించలేదు. బ్రిడ్జిమీద నడుస్తుండగా వెనుక కారు హారన్ రెండు మూడుమార్లు వినిపించింది. రోడ్డుమీద బళ్లు అసల్లేవు. ఇక నడుస్తున్నవాణ్ణి నేనొక్కణ్ణే. ఫుట్‌ఫాత్‌మీద నడుస్తుంటే హారన్ ఇవ్వవలసిన అవసర మేమొచ్చిందని తిరిగి చూశాను. స్టీరింగ్‌ముందు చిరునవ్వుతో కూర్చుని ఉన్నాడు శ్రీకాంత్. ఇద్దరము కాలేజిలో కలిసి చదువుకున్నాము. సార్థకనామధేయుడు శ్రీకాంత్. ధనవంతులఇంటి బిడ్డ. డిగ్రీ పుచ్చుకున్నా తండ్రిగారి వ్యాపారము, వ్యవహారాలు చూసుకుంటున్నాడు. జీవనోపాధికి చదువుకున్నాను కనుక నేను డిగ్రీ పుచ్చుకుంటూనే ఉద్యోగం చూసుకుంటున్నాను. మామూలుకన్నా కాస్త ఎక్కువ సన్నిహిత్యమే ఉండేది మామధ్య. కారు తలుపు తెరిచి లోనికి రమ్మన్నట్టు సంజ్ఞచేశాడు. కుశల ప్రశ్నల అనంతరం ఉన్నట్టుండి కర్నూల్లో దర్శనమివ్వడంలో కారణమేమిటో అడిగాను.

"డాక్టర్ రఘురాం అని ప్రొద్దుటూరు ఆయన ఒకతను ఈమధ్యే అమెరికానుండి పై చదువులు పూర్తిచేసుకుని తిరిగివచ్చాడు. ఇక్కడీమధ్య కలరా ఉన్నట్టు వింటున్నాంకదా. దానివిషయంగా ప్రభుత్వం కోరికమీద ఆయన కొన్ని దినాలు ఇక్కడ ఉండడానికి ఈదినమే ఇక్కడికొచ్చాడు. ఆయన్ను కలుసుకోవడానికే 'గెస్ట్ హౌస్' కెళ్లి వస్తున్నాను."

"డాక్టర్లతో నీకేం పని వచ్చిందోయ్."

"రోగమేమీ కాదులే. నాన్నగారు నామీద వేసే బాధ్యతలు ఒకటి కావు. నా ఇందుమతి పెళ్లివిషయంగా ఈయన్ను కలుసుకోమని నన్ను పురమాయించారు. నాకు మించిన సమర్థివి, నీవే చూసుకోమని ఎంతగానో చెప్పి చూశాను. కాని ఏదో ముఖ్యమయిన వ్యవహారమ్మీద నాన్నగారు మద్రాసు వెళ్లవలసి ఉన్నందువల్ల ఈ పనిమీద రావడం నాకు తప్పలేదు. యువకుడు పెద్దచదువులు చదివి[illegible]వాడు. ఎంతమంది కాచుక్కూర్చుని ఉంటారో ఈయనకొరకు. వేరే పక్షాలు వాలేలోపల జాగ్రత్తపడటం మంచిదని నాన్నగారి తాపత్రయం. పేదకుటుంబంలో పుట్టినా పరీక్షల్లో బంగారు పతకాలు వగైరాలు సంపాదించుకోవడంవల్ల స్కాలర్‌షిప్పుతో మెడిసిన్ చదివాడు. ప్రభుత్వ డెప్యుటేషన్‌మీదే విదేశాలకు పోయాడు. ఇంత చిన్న వయసులో ఇంత పెద్ద చదువులు చదవడం చూస్తే గుణ సంపన్నుడనే తెలుస్తుంది. కాని కోతిని గుర్తుచేసే ఆకారమో ఏమో అనే విషయం కూడ తెలుసుకోవాలిసుంది కదా. కనుకే [illegible]ట్లోనే పర్సనల్‌గా కలుసుకోవలసొచ్చింది. కాని ఏం లాభంలేదులే."

"ఎందుకనో, ఆకారం నీ వన్నంత నిరుత్సాహకరంగా ఉందా ఏం."

"అబ్బే, పొరపాటు. మన 'లోకల్ [illegible] హీరో', అంతా బలాదూరనుకో. కాని తన [illegible]లేమీ వివరించలేదుగాని, ఈ విషయంలో ఏమా [illegible]

# తీరిన ఋణం

సుముఖంగా లేనట్టు, వ్యవహారం ఏమాత్రం ముందుకుపోవలసిన అవసరం లేదన్నట్టు వివరం గానే చెప్పేశాడు."

ఈవిధంగా తన కుటుంబవిషయా లన్నీ నాకు చెప్పుకోడం శ్రీకాంత్‌కు మొదట్నుండీ అలవాటే. ఏదో సినిమా కెళ్లాము. ఆ తర్వాత మా హొటల్ భోజనం శ్రీకాంత్‌కు పరిచయంచేశాను. రాత్రి ఉండి ఉదయాన్నే వెళ్లవచ్చన్నాను.

"గంటన్నరలో ఊరు చేరగలను. నాన్నగారు కూడ ఊళ్లో లేరు. కనుక నేను పోవడమే మంచిది. వచ్చినపని ఏమయినా, నిన్ను కలుసు కున్నందుకు సంతోషంగా ఉంది" అని శలవు పుచ్చుకున్నాడు.

ఇల్లు చేరి ఒంటరిగా కూర్చున్నాను. 'ఇందు మతి పెళ్లిప్రయత్నాలకు శ్రీకాంత్ వచ్చాడు.' రేణుక నా మదిలో మెదిలింది.

*　　*　　*

వ్యసనా లెన్ని అని ప్రశ్నిస్తే, సప్త వ్యసనాలని ఏడింటినే వల్లిస్తారు ఎవరైనా. కాని నిజంగా చూస్తే వ్యసనాలు ఎనిమిదేమో ననిపిస్తుంది. చేతిలో పదిపైసల సిగరెట్ కాలి పొగయ్యి గాలిలో కలిసిపోతుండగా కారులో స్టీరింగ్‌ముందు కూర్చుని, ఒక పైసా కనికరించమని మొరపెట్టు కుంటున్న కుంటి బిచ్చగాణ్ణి దారి కడ్డుతప్పు కోమని హారన్ మోగించే వ్యక్తులు లేరని నేననను. కాని నడివేసవిలో ముదిరిన ఎండలో నీరులేని బాట వెంబడి మైళ్ల తరబడి నడచిపోతూ, దారిలో చెట్టుక్రింద దాహంతో పడివున్న వాణ్ణి చూసి తన మరచెంబులో మిగిలివున్న గుక్కెడు మంచినీళ్లు అతనికి సమర్పించిపోయే బాటసారులుకూడ అక్కడక్కడ ఉంటారనే నే నంటాను. ఈ దానం చేయడమనేది ఏ లక్షాధికారికో పట్టుబడితే, అతనికున్న మంచి అలవాట్లు లెక్కించేప్పుడు దీన్ని మొదటిదానిగా లెక్క వేసుకోవచ్చు. కాని ఈ అలవాటు చాలా అరుదుగా పట్టుబడుతుంది. అది పట్టుబడే కొద్దిమందిలో ఎక్కువభాగం ఆర్థిక స్థితిపరులై ఉండరు. వాళ్లకు అది కొంత కీర్తి సంపాదించిపెట్టినా వాళ్ల దారిద్ర్యాన్నికూడా ఇనుమడింపజేస్తుంది. అక్కడే అది ఒక వ్యసనంగా పరిగణింపబడవలసొస్తుంది.

మానవకోటిలో సరిగా ఆ 'మైనారిటీ' కోవకు చెందినవాడే మా బాబాయి — గుమాస్తాగా జీవిత రంగంలో ప్రవేశించి, తాశీల్దారుగా రిటైరైన రంగయ్యగారు. ఇప్పుడు రంగయ్యగార్ని చూపి, తాశీల్దారుగా రిటైరైన వ్యక్తి ఈయనే అంటే, క్రొత్తవాళ్లెవరైనా "కాదు గుమాస్తాగనే రిటైరయి ఉంటారని" అడ్డుచెప్పినా ఆశ్చర్యపోవ డానికి ఎక్కువ అవకాశంలేదు.

మనిషి కుండవలసిన లక్షణాల్లో, ముందు చూపు, దయ రెండయితే, రంగయ్యగారికి మొద టిది పూర్తిగా నాస్తి. దాని పాలుకూడ పంచు కొని రెండవదే కాస్త ఉండవలసినదానికన్న ఎక్కువ మోతాదులో ఉండిపోయింది.

రంగయ్యగారికి ఒక్కగా నొక్క కూతుర్ని ప్రసాదించిన కొద్ది దినాలకే ఆయన సతీమణి పరలోకగతురాలైంది. కాని, ఆడదిక్కు లేకుండా పసికూనతో రంగయ్యగారు అవస్థపడుతున్నారని సానుభూతి చూపడానికి లోకానికి అవకాశం లేక పోయింది. కారణం, రంగయ్యగారు రెండుచేతులా ధన మార్జిస్తున్న రోజులవి. ఆయన ఇంటిలో రక్తసంబంధాల్ని బట్టి ఆయన కుటుంబం అని చెప్పవలసొస్తే ఉన్నది ఆయన, ఆయన తనయ ఇద్దరే అయినా, ఆడవాళ్లయితే నేమి, పిల్ల లయితేనేమి మొత్తం ఒక డజను మందికి తక్కువ లేకుండా ఉంటూ ఉండేవారు ఆయనతో.

పరిచయస్తుల్లో గాని, బంధువర్గంలోగాని ఎవరయినా ఆర్థికంగాగాని, ఇంకేవిధంగా నయినా చిక్కుల్లో ఉన్నారంటే తనకు తోచిన సహాయం రంగయ్యగారు ఎంత గుట్టుగా చేసినా, టైమయి పోతుందని ఆఫీసుకేసి వడివడిగా పోతున్నప్పుడు, బండ్ల రద్దీలో బాటమధ్యన చిక్కుపడిన కుంటి వాడుకాని, గ్రుడ్డివాడుగాని తారసపడితే ఆ అనాథుణ్ణి రోడ్డు కొకవైపు పదిలంగా చేర్చిగాని తన దారిన పోయేవారు కారు రంగయ్యగారు. అటు వంటి చిన్నచిన్న విషయాల్లో నయినా ఆయన స్వభావం బయటపడుతూ వచ్చేది. ఆయన కూతురే రేణుక.

బెల్లమున్నచోటే ఈగలు చేరతాయన్నది ఎంతవరకూ నిజమో తెలియదుగాని, తనకున్న ఆస్తి, సంపాదించిన ధనంతో ఎంతోమందికి ఎన్ని విధాలుగానో సాయంచేసి, రిటైరై విశ్రాంతి తీసుకుంటున్న రంగయ్యగారికి ఇప్పుడు తోడుగా ఉన్నది ఆయన ఏకైకపుత్రిక రేణుక. ఆమెకు తోడుగా ఉంటున్నది ఆయన మాత్రమే.

రంగయ్యగారి సతీమణి ఉండే ఉంటే, రేణుక భవిష్యత్తు ఇంత అశ్రద్ధచేయబడి ఉండేది కాదేమో. మామూలు పరిస్థితుల్లో అయితే తాశీల్దారు చేస్తున్న వ్యక్తికి ఏకైక పుత్రిక వివాహం ఒక సమస్యగా ఉండి ఉండేదికాదు. ఇప్పుడు రంగయ్యగారికి మిగిలిఉన్నదల్లా కర్నూల్లో ఉన్న ఒక ఇల్లు మాత్రమే కనిపిస్తుంది. అయినా ఏరోజూ రంగయ్యగారు రేణుక వివాహము, ఆమె భవిష్యత్తు ఒక సమస్యగా పరిగణించడంలేదు. ఆయన మంచితనంలో ఈ నిశ్చింతకూడ ఒక భాగమేమో ననిపిస్తుంది.

ఆయనకు చెందిన ఇంట్లోనే కర్నూల్లో ప్రస్తుతం నా నివాసం. ఆయన రేణుకతోసహా దిగువపాడులో ఉన్న నా చిన్న గదిలో ఉంటున్నారు. నాకు కర్నూల్లో ఉద్యోగ మవుతూనే ఆయన తన విశాలమైన గదిలో నన్నుండమని కోరి, తనకుగా ఆ చిన్న గ్రామాన్ని ఎందుకు ఎన్నుకున్నారో నాకు బోధపడేది కాదు. ఆయన ఆ వింత కోరికకు కారణ మిది అని ఇదమిద్ధంగా ఈనాడు చెప్పలేకపోయినా, దిగువపాడులో ఉన్న కొన్ని పేదకుటుంబాలకు చెందిన బాలబాలికలకు కొందరికి ప్రతిదినం కొంతకాలంపాటు ఆయన చేస్తున్న విద్యాబోధ చూస్తే ఒక కారణం స్ఫురిస్తుంది. డబ్బు, హోదా లేకుండా, పెద్ద ఊళ్లో ఇతర్లకు చేయ


## శ్రీ బాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, విడిపోయినభార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంట నే వ్రాసి పంపగలను. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను, అరండల్ పేట, గుంటూరు 2.

## డాక్టర్ వృత్తి చేయండి!



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.

ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE
(APM), JULLUNDUR CITY

## క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలండర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలండరు బొమ్మలను క్యాలెండరు మ్యానుఫ్యాక్చరర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.

మంచికమీషనుపై పనిచేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వ్రాయండి.

AJANTA ARTCALENDAR Mfg.Co.
*P. B. 255, MADRAS—1.*
or P. B 962, Calcutta-1.

## పొడుగు పెరగండి



సరిక్రొత్త దేహపరిశ్రమలు ఆహార నియమములు పాటించి, పొడుగు పెరిగి, ఆరోగ్యవంతులుగా ఉండండి. వివరములు ఉచితముగా పంపబడును.

283, Azad Market (A. P. M.)
Delhi.

ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
తప్పక చదవండి!




# తీరిన ఋణం

గగిన సహాయాలకు అట్టే అవకాశం లేకపోగా, అట్టి అవకాశం కొంతవరకు చిన్నగ్రామాల్లో ఉంటుందని ఆయన గ్రహించి ఉండవచ్చును.

బాబాయిగారైనా, రంగయ్యగారితో చాలా చనువుగా మాట్లాడ్డం నాకు మొదటినుండి అలవాటు. ఆ చనువుకొద్దీ ఒకదినం "దూరాలోచన నీకు చాలా లోపమున్నట్టు అనిపిస్తుంది బాబాయ్. రేణుకను గూర్చి ఎప్పుడూ తలపోస్తున్నట్టు కన్పించవేం' అని ప్రశ్నించాను.

"ఒరే! వేణు! నేను కనిపిస్తున్నంత అమాయకుణ్ణి కానురా. కీర్తిశేషులైన మా అక్కయ్యగారి పుత్రుణ్ణి కారణం లేకనే అంత డబ్బు వెచ్చించి ఎమ్మెస్సీదాకా చదివించా ననుకున్నావా. మన మనుకున్నవన్నీ అనుకున్నట్టే జరుగవు. చదువంతా పూర్తయి వాడు ఉద్యోగంలో చేరగానే వదినగారు, తనకు ముసలితనం ముదిరిపోతూ ఉందని, తన కూతురు రమ ఏ రోజైనా వాడి పెళ్ళామేననే విషయం మొదట్నుండీ అందరూ అనుకున్నదేనని, ఆ ముహూర్తం ముళ్ళుకూడా త్వరలో వేయించమని కోరింది. విధవరాలు కోరినదాన్ని మన్నించకపోవడం భావ్యంకాదని వాడి పెళ్ళి రమతో చేయించాను. కాని నా ఉద్దేశం ఇంకోవిధంగా ఉండేదిరా వేణూ" అన్నారు.

రంగయ్యగారు అమాయకులనాలో లేదో తెలియదు.

"నిన్నెవరు బాబాయ్ అమాయకు డనేది. అయితే నన్నే ఉద్దేశ్యంతో చదివించావు" అంటే చిరునవ్వే సమాధానంగా ఇస్తారు.

నా చదువూ చాలావరకూ బాబాయ్ చెప్పించిందే. కృతజ్ఞత అన్నది మనిషి కుండితీరవలసిన లక్షణాల్లో ఒకటని నమ్ముతాను నేను. అందుకే బాహాటంగా కాకపోయినా నా మనసులోనయినా రేణుక వివాహమయేవరకు నేను పెళ్ళి చేసుకోకూడదనే నిర్ణయించుకున్నాను. నా సంపాదనలో చాలాభాగం ఆ ఉద్దేశంతోనే ప్రోగుచేస్తున్నాను.

"ఒంటరి జీవివి, ఇప్పుడే ఇంతగా మిగల్చడం ఎందుకో," అనేవాళ్ళు మిత్రులు.

'పెళ్ళికి' నే ననేవాణ్ణి.

"నీపెళ్ళికి పిల్లనీయబోయే మామయ్య ప్రోగుచేస్తుంటాడు నీకెందుకోయ్ ఆ శ్రమ" అనేవాళ్ళు.

నాపెళ్ళికికాదని వాళ్ళకు చెప్పవలసిన అవసరం కన్పించేదికాదు.

రేణుక సన్నగా, పొడుగ్గా వుంటుంది. రేణుక అంత అందమయినవాళ్ళు ఎక్కడోగాని కనిపించరు. ఎక్కువగా మాట్లాడం రేణుకకు ఎందుకనో అసలు అలవాటులేదు. మౌనంగా వుండడం ఆమెలో ప్రత్యేకత. ఈ లక్షణాలే ఆమెను ఎంతో ఆకర్షణీయంగా చేశాయనిపిస్తుంది. గుణసంపన్నురాలు కూడ అయిన ఈ రేణుక వివాహమయ్యేవరకూ పెళ్లిచేసుకోకపోదలచుకోవడంవల్ల నేను ఆజన్మ బ్రహ్మచారిగ వుండిపోవలసొచ్చే ప్రమాదం ఎంత మాత్రములేదు.

ఆమెలో ఇంకొక ప్రత్యేకత ఆమె గానం. ఆమె గానమాధురి శ్రోతలను ఏదో ఉన్నతశిఖరాలకు తీసికెళ్తుంది.

రేణుకపాట విని చాలాదినాలయింది. రే పొక నాలుగు దినాలకు శలవుపడేసి, దిగువపాడెళ్ళి రావాలనుకుంటూ కూర్చున్నాను. బయట వాన కురుస్తూంది. వేసవి ప్రారంభంలో తొలకరి వానలు క్రొత్తకాకపోయినా ఆరోజు మామూలు కన్న ఎక్కువ వర్షిస్తోంది ఎందుకనో.

తలుపుమీద ఎవరో తడుతున్నట్టు శబ్దమయింది. వానజల్లుకు ఈ దురుగాలికి తలుపు చేస్తున్న చప్పుడనుకున్నాను మొదట. కాని తిరిగి ఆచప్పుడు విడవకుండా వినిపిస్తూంది. వెళ్ళి తలుపు తీశాను. రైన్‌కోటు టోపీతో అజాను బాహువుగా కనిపిస్తున్న ఒక యువకుడు.

"నమస్తే, ఈ వేళకాని వేళలో మిమ్మల్ని శ్రమపెట్టినందుకు మన్నించాలి," అన్నాడు.

"వర్షానికి తడిసిపోతూ, చోటివ్వమని కోరే బాటసారికి, చోటులేదు పొమ్మని చెప్పగల గృహస్థులుకూడ ఉంటారని నేననుకోలేదు. నిరభ్యంతరంగా రావచ్చు", అన్నాను.

"వర్షపుజల్లునుండి రక్షణకొరకు మాత్రమే నేను మీవద్దకు రాలేదు. వరండాలోఉండి వర్షం తగ్గగానే వెళ్ళిపోవచ్చని దయచేసి తలచకండి. మీతో పనివుండే, ఈవేళలో, వర్షంలోకూడా మీవద్దకు రావలసొచ్చింది. లోనికి రావడానికి అవకాశమిచ్చి, కూర్చోవడానికి చోటిస్తే ఆనందిస్తాను," అన్నాడు రైన్‌కోటు తొలగిస్తూ.

అనాహూతుడైన ఈ అతిథినిగూర్చి తెలుసుకోవాలని కుతూహలంగానేఉంది. నాకెదురుగా వున్న పేముకుర్చీలో ఆసీనుడవుతూనే "నాపేరు రఘు. ఉద్యోగరీత్యా డాక్టరును. వేణుగోపాల్ గారంటే మీరే ననుకుంటాను." అని కరచాలనం చేశాడు.

"నే నొచ్చినపని తెల్పేముందు నన్నుగూర్చి కొంత తెల్పడం అవసరం."

"సిగరెట్ తీసుకుంటారా?" అన్నాను టిన్ను ముందుకుతోస్తూ.

"నో, థాంక్స్, అలవాటులేదు. లక్కణ్ణుండే ప్రారంభిస్తాను. నేను విదేశాలకు వెళ్ళకముందు అప్పుడప్పుడు సిగరెట్లు కాల్చేవాణ్ణి. విదేశాలకు పోయేటప్పుడు సిగరెట్లుకాని మద్యంకాని తీసుకోరాదని మా అమ్మ వాగ్దానంతీసుకుంది. అప్పట్నుండే సిగరెట్లు మానేశాను. నా చిన్నతనంలోనే నాన్నగార్ని కోల్పోయాను. మా అమ్మను ఇక్కడ ఒంటరిగా వదలి విదేశాలకు పోవడం కూడా నా కిష్టంలేదు. కాని, నేను జీవితంలో సాధ్యమయినంత పైకి పురోగమించాలని ఆమె అభీష్టం. అందువల్లనే ప్రభుత్వం స్కాలర్షిప్పు మంజూరుచేసినట్లు తెలియగానే తన ఏకైక పుత్రుని ఎడబాటునుకూడ లెక్కచేయక వెళ్లమనే కోరింది. ఆమె కోరిక కాదనడం జీవితంలో ఎన్నడూ నేను చేయలేదు. కనుకే విదేశాలకు పోక తప్పిందికాదు. విదేశాలనుండి తిరిగి రాగానే ఉన్నతస్థాయిలో నన్ను చూసే భాగ్యం భగవంతుడామెకు కలుగచేయలేదు. దూరదేశాన్నుండి తిరిగి రానున్న తనపుత్రుణ్ణి చివరిమారు చూసుకోవడానికే ఆమె జీవించి ఉందేమో. నే నొచ్చిన పదిరోజులకే ఆమె దివంగతురాలైంది. ఆ కొద్ది రోజుల్లో నా కా మాతృదేవత కొత్త విషయాలు తెల్పింది. అందులో రంగయ్యగారనే ఒక దయామయునిగూర్చి ఆమె చాలా చెప్పింది. ప్రొద్దుటూరులో ఆయన ఉద్యోగం చేస్తున్నప్పుడు మా పొరిగింటిలోనే ఆయ నుండేవారట. తన స్వంత అన్న మా అమ్మకు ఒకాయ నుండేవాడు. కాని ఆయనకన్న ఆమె రంగయ్యగారే తన అన్నయ్య అన్నభావం కల్గేటంత దయ ప్రదర్శించారా రంగయ్యగారు. నా కాలేజీ చదువంతా మెరిట్ స్కాలర్‌షిప్పులతోనే కొనసాగినా ప్రతి కొత్తతరగతిలో చేరిన మొదట్లో మాత్రం మేమే స్వంతంగా డబ్బు కట్టవలసి వచ్చేది. అంత ఖర్చు చేయగల శక్తి మా అమ్మకు లేదు. నా చదువు మానివేయవలసివచ్చినప్పుడంతా ఏదో ఊళ్ళల్లో ఉంటున్న రంగయ్యగారే కల్పించుకొని నన్ను డాక్టరు కోర్సులో ప్రవేశింపచేసేందుకు తోడ్పడ్డారట. ఆయనమేలు మరవవద్దని చివరిఘడియల్లో మా అమ్మ న న్నాదేశించింది. ఆయన ఉంటున్నది కర్నూల్లోనే అని తెలిసి ప్రభుత్వం కోరినవెంటనే ఇక్కడికి రావడానికి ఒప్పుకోలు సూచించాను. కలరానిర్మూలన నాపనే అయినప్పటికి రంగయ్యగారిని కలుసుకుని ఆయన ఋణం తీర్చడం ముఖ్యమైన పని. వారినిగూర్చి విచారించగా వారిప్పుడిక్కడ లేనట్టు వారి వివరాలు మీవద్ద దొరకగలవన్నట్టు తెలిసింది."

"మీ కాయన ఎప్పుడో చేసిన సహాయాన్ని ఇప్పుడు విలువకట్టడ మంత సులువైనపని కాదే. ఏవిధంగా మీరు ఋణం తీర్చగలరో నాకు బోధపడ్డంలేదు."

"ఆయనకు తీర్చవలసిన ఋణాన్ని నేను విలువకట్టే మీవద్ద కొచ్చాను. నే నివ్వదలచుకున్నదాన్ని ఆయన అంగీకరిస్తారో లేదోనన్నదే నా సందేహం."

"రంగయ్యగారు నాకు బాబాయ్. ఆయన్ను గూర్చి నాకు బాగానే తెలుసని చెప్పగలను. మీ రాయనకు ఋణపడిఉన్నట్టుకూడ ఆయన ఎరుగ రనుకుంటాను. మీరు తీర్చేది వాలదని వాదించడ మటుంచి మీ రిచ్చేది అసలు స్వీకరించక పోవచ్చనే నా ఉద్దేశ్యం ......"

* * *

పెళ్లిలో తలవంచుక కూర్చున్న రేణుక వదనంలో ఏదో తృప్తి ఆనందం కన్పించాయి నాకు. చెమ్మగిల్లిన నా కన్నులు తుడుస్తూ "సి పెళ్లిప్పుడురా వేణూ" అన్నారు బాబాయ్. ★


## క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్ సెట్ క్యాలెండర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలెండరు బొమ్మలను క్యాలెండరు మ్యాను ఫ్యాక్చరర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.
మంచికమీషను పెపని చేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వ్రాయండి.

ELITE CALENDAR Co.,
P. B. 1927, MADRAS-1

## నెలకు రు. 200 సంపాదించండి

డ్రాయింగ్&పెయింటింగ్ పుస్తకం.352 చిత్రపటములుగల పూర్తి గైడ్. సులభపద్ధతులలో బొమ్మలువేయుట, పెయింటింగ్, రంగులను కలుపుట, ఇతర డ్రాయింగ్ పనులు, స్టెన్సిల్స్ వగైరా పనులు నేర్చుకొనుటకు ఉపకరించును. ఈ పుస్తకం సహాయంతో మీరు చక్కని డ్రాఫ్ట్స్‌మెన్, డ్రాయింగ్‌మాస్టర్, పెయింటర్, ఆర్టిస్టు (డిజైనర్) కావచ్చును. ప్రఖ్యాతపొంది ధనం సంపాదించవచ్చును. ధర రు. 6/-ఎంబ్రాయిడరి డిజైన్సు: ఏర్చి తీసిన 250 నవీన డిజైనులు. ప్రాణులు, పూలు, సీన్సు, వగైరా వివరములతోసహా ధర రు.5 పుస్తకము 1 కి పోస్టేజి రు. 1.

VANDANA BOOK DEPOT.,
(APW) Rafatganj, Aligarh (U.P.)

